ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 20-11-2025 పేజీలు : 9

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

7 లో..



# స్థానిక పోరుపై ఉత్కంఠ



వరంగల్, నవంబరు 19:

స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ విజయం సాధించడంతో అదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల వైపు వెళ్లడానికి ఆ పార్టీ అధిష్ఠానం పచ్చజెండా ఊపినట్లు ప్రచారం జరుగుతోంది. సోమవారం నిర్వహించనున్న కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు అంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధపడగా అందుకు న్యాయపరమైన చిక్కులు తలెత్తిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రక్రియకు ముందడుగు పడలేదు. కోర్టు నిర్ణయానికి అనుగుణంగానే ఎన్నికలకు వెళ్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. పార్టీ పరంగా 42 శాతం బీసీలకు టిక్కెట్ కేటాయించాలని ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం..

- పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు సర్కారు మొగ్గు..?
- డిసెంబర్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం.. ?
- పార్టీ పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం ?

## విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 19

జఫర్ గడ్ మండలం కొనాయిచలం వద్ద యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కాబోతుంది.రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై లక్షా 20వేల రూపాయలు ఖర్చు చేస్తుంది.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి.. మిగతా 7లో...

- విద్యా రంగంలో దేశానికే రోల్ మాడల్ గా తెలంగాణ
- రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం.
- 200కోట్లతో ఒకే కాంప్లెక్స్ లో 4గురుకులాల ఏర్పాటు
- అత్యున్నత ప్రమాణాలతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా యాంగ్ ఇండియా పాఠశాలలు.
- వరంగల్ ఎంపి కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి



## ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- నగర మేయర్ గుండు సుధారాణి




4

# ఇందిరా గాంధీ జయంతి





**హన్మకొండ జిల్లా ప్రతినిధి,నవంబర్ 19, (ప్రజా జ్యోతి):** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హనుమకొండ డీసీసీ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇందిరా గాంధీ దేశ రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక. సాధారణ ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసిన ఉక్కు మహిళా" అని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్న నాయకత్వం దేశానికి మార్గదర్శకమైందన్నారు. బీజేపీ మత వివక్షను రెచ్చగొడుతోందని, బి ఆర్ ఎస్ కూడా ప్రాంతీయత పేరిట ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు.

కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళతో పాటు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ వారి సహకారంతో కుట్టు శిక్షణ

### మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి 19 నవంబర్ (ప్రజాజ్యోతి)**
హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లె గ్రామాల్లో ఇచ్చిన హామీ మేరకు, కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన పలువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తానని చెప్పిన వాగ్దానాన్ని నేడు అమలు చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రోటరీ క్లబ్ వారి సహకారంతో మొత్తం 10 కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతు కక్కిరాలపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ఆనందకరమని చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రోటరీ క్లబ్ సహకారంతో 10 కుట్టు మిషన్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాభివృద్ధి, గ్రామాభివృద్ధికి దోహదం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాల పురోగతికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. అలాగే రోటరీ క్లబ్ సహాయంతో వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థులకు బంక్ బెడ్స్, పిల్లలకు ఆట వస్తువులు తదితర వంటివి రోటరీ ద్వారా చేయూతనందించామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కోరే చంద్రమౌళి, గణేష్ కుమార్, హరినాథ్, కుమారస్వామి తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభంలోను అమలవుతున్న సంక్షేమ పథకాలలు

**పేదలపాలిట పెద్ద దిక్కుగా నిలిచిన సీఎం సహాయనిధి**

**పార్టీలకు అతీతంగా చెక్కులను పంపిణీ చేస్తున్నాం..**

**62 మంది లబ్ధిదారులకు రూ.42 లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి)**
హనుమకొండ బాలసముద్రం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గతపాలకుల హయాంలో జరిగిన ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేయడం లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 11 వ మరియు 29 డివిజన్ వరంగల్ మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు రూ. 42,59,096/-ల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 42 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. సహాయం అని కోరి క్యాంపు కార్యాలయం వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి,ఇతరత్రా సహాయం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పర్సంటేజ్ లేకుంటే పనులు కాకపోయేవి కానీ పారదర్శకంగా ప్రజా ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు ,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ108వ జయంతి

**ఎల్కతుర్తి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలను రూపొందించి పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ అని అన్నారు గరీబీ హటావో నినాదంతో పేదరికం అసమానతలను తగ్గించిన మహోన్నత నాయకురాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏఎంసి చైర్మన్ సుకినే సంతాజీ గోలి రాజేశ్వరరావు డాక్టర్ రమేష్ బాబు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటర మండ సుమన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శనగరపు వెంకటేష్, గొడిశాల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్, గూడెల్లి నవీన్,గొర్రె ఆదాం, కడారి సురేంద పూర్ణచందర్, శ్రావణ్ రెడ్డి, పాల్గొన్నారు

## శాయంపేట గతపాలనలో అభివృద్ధికి నోచుకోలేదు

**గడిచిన రెండేళల్లో అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాం**

**హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి)**

గతపాలకుల పాలనలో అభివృద్ధికి నోచికోని 31 డివిజన్ శాయంపేటను గడిచిన రెండేళల్లో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి న్యూ శాయంపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ. 60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణనికి భూమి పూజా చేశారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబధిత అధికారులని ఆదేశించారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉన్న డివిజన్ ని గతంలో ఎవరు పట్టించుకోలేదని గడిచిన రెండేళ్లలో అత్యధికంగా నిధులు కేటాయించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ లు మోహన్ రావు ,శివ శంకర్,డివిజన్ అధ్యక్షులు సురేందర్,సీనియర్ నాయకులు,కార్యకర్తులు మరియు అధికారులి పాల్గొన్నారు.

## లెట్స్ ఎన్రిచ్ అవర్ ఇంగ్లీష్ కార్యక్రమం ప్రారంభం

**ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్లంలో భయం లేకుండా మాట్లాడాలి**

**జిల్లా కలెక్టర్ స్నేహ శిబరేష్ ఆలోచనతో**

**హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి)**



హనుమకొండ జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 1 నుండి 7వ తరగతి విద్యార్థుల ఆంగ్లభాష నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు "లెట్స్ ఎన్రిచ్ అవర్ ఇంగ్లీష్" పేరుతో 30 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ప్రారంభించింది. ఈనేపథ్యంలో రిసోర్స్ పర్సన్స్ రూపొందించిన మాడ్యూల్‌ను బుధవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ మాడ్యూల్ ఆధారంగా 14 మండలాల కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. 30 రోజుల్లో విద్యార్థుల మాట్లాడే (స్పీకింగ్) చదివే (రీడింగ్) నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక యాక్టివిటీలను ఈ మాడ్యూల్‌లో చేర్చినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఆంగ్లంలో ఎటువంటి భయం లేకుండా ధైర్యంగా మాట్లాడే స్థాయికి తీసుకురావడమే మా లక్ష్యం. ఉపాధ్యాయులు మాడ్యూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించి హనుమకొండ జిల్లాను విద్యా నాణ్యతలో రాష్ట్రంలో అగ్రస్థానానికి తీసుకెళ్లాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ వెంకట్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బండారు మన్మోహన్, మాడ్యూల్ రూపకర్తలైన శ్రీమతి రోజా రాణి, శ్రీమతి పద్మావతి, పండరీ వాసు, కోలా రవికుమార్, సంపత్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ దెబ్బకు జిల్లాలు పట్టుకుని పర్యటిస్తున్నారు

**సీసీఐ ఎవరి ఆధీనంలో ఉన్నదో తెలియని అజ్ఞాని హరీష్ రావు**

**600 కోట్ల అవినీతి చేశాడని ఆరోపిస్తున్న కవిత మాటలకు సమాధానం చెప్పు హరీష్ రావు**


**మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు**



**హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి)**
హనుమకొండ డిసిసి భవన్ లో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. సంక్రాంతికి గంగిరెద్దులు ఆడుకోవడం తెలుగు సంప్రదాయం,కానీ ఈ సారి ముందుగానే బిఆర్ఎస్ నాయకులు వచ్చారు.కవిత ఇచ్చే స్ట్రోక్ లకు హరీష్ రావు కోమాలోకి వెళ్లారు. సిసిఎల్ ఎవరి పరిధిలో ఉందో కనీస అవగాహన లేని వ్యక్తి హరీష్ రావు.సిసిఐ తో చర్చలకు ముఖ్యమంత్రి ఉన్నారనే విషయం తెలిసి కపట వేషాలు వేశారు.గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్య మకారులను రెచ్చగొట్టి వారి చావులకు కారణం అయింది హరీష్ రావు,కేసీఆర్ కాదా.మళ్లీ ఇప్పుడు రైతులను రెచ్చగొట్టి తెలంగాణ రాష్ట్రంలో రైతులని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిన్న సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ తో చర్చలు జరిపి ఈ రోజు నుంచి పత్తి కొనుగులు ప్రారంభించింది. ఉనికిని చాటే ప్రక్రియలో బాగమే నిన్నటి హరీష్ రావు పర్యటన.బీజేపీ పార్టీకి లోపాయికారిగా పనిచేసే హరీశ్ రావు బీజేపీ నో విమర్శించడం అంటే బిఆర్ఎస్ పార్టీని ముంచడమే అని స్వయానా కవిత అంటుంది. హరీష్ రావు నువ్వు కవిత మాటలకు సమాధానం చెప్పు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దెబ్బకు మీ పరిస్థితి ఏంటో తెలంగాణ రాష్ట్రం చూసింది.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే నేపథ్యంలో బిల్లా రంగాల మాదిరి ఇద్దరు బయలుదేరారు.ఒకరు ఆదిలాబాద్ అని ఇంకొకరు వరంగల్ పట్టుకుని తిరుగుతున్నారు.ప్రభుత్వం ఏర్పడిన 2 ఏళ్లలో 70% పనులను పూర్తి చేసినం కానీ నీకు కనపడవు. హరీష్ రావు వెంట తోడు దొంగల మాదిరి స్థానిక నాయకులు నలుగురు ఉన్నారు.వాళ్ల హయాంల్ వరంగల్ నగరంలో చేసిన అరాచకాలు అన్నీ ప్రజలకు తెలుసు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో గూండాలు రౌడీలు పోయి వైట్ కలర్ రౌడీలను తయారు చేశారు. వేల కోట్ల ఖర్చుతో మీ హంగు ఆర్భాటాలకు గల రాబడి ఏంటిది..?మీ వ్యాపారాలు ఏంటో ప్రజలకు చెప్పండి,ఎన్నికల్లో ఖర్చు చేసే ధనం ఎక్కడి నుంచి వస్తుంది.దౌర్జన్యాలు, దోపిడీలు,దోచుకు తినడం ఇవే మీ ప్రధాన వృత్తులు అందుకే మిమ్మల్ని వైట్ కలర్ రౌడీలు అంటున్నాం. మిత్రుడు వినయ భాస్కర్ కి సూచన చేస్తున్న ఈ దోచుకోవడాలు,దోపిడీ తగ్గించండి.ప్రజల ఉసురు తగులుతుంది బిడ్డ తస్మాత్ జాగ్రత్త.హరీశ్ రావు 600 కోట్ల రూపాయలను అప్పనంగా దవాఖానా పేరుతో దోచుకున్నాడని సొంత పార్టీ,సొంత కుటుంబ సభ్యులే ఆరోపిస్తున్నారు.గతంలో సైకిల్ లో తిరిగే హరీశ్ రావు,కేటీ ఆర్,సంతోష్ రావు లకు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయి.2004 నుంచి మా ఐటీ అంచనాలు చూపిస్తాం,మీ అంచనాలు చూపించండి చాలు.మీకు పేపర్లు ఎలా వచ్చాయి, టీవీ ఛానెల్ ఎలా వచ్చాయి ప్రజలకు చెప్పండి. రైతులారా ఈ కపటసూత్రదారులను నమ్మి మోసపోకండి. వరంగల్ వరదలొస్తే గతంలో 10 వేలు ఇవ్వడానికి లంచాలు తీసుకున్న మీరు మా ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయిలో పర్యటించి రాజకీయాలకు అతీతంగా 15000 ల వరద పరిహారం అందిస్తుంటే నిర్మించుకునే పరిస్థితి లేదు.హరీష్ రావు కి సూటిగా ప్రశ్నిస్తున్నా.8% వడ్డీ తో అప్పు ఇచ్చే వెసులుబాటు ఉన్నప్పుడు 11% ఎందుకు తెచ్చారు చెప్పండి.అప్పనంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టింది మీరు కాదా. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి మీ కుటుంబం అభివృద్ధి చెందింది వాస్తవమే కదా.మీరు తెచ్చిన అప్పులకు వడ్డీ రేటూ తగ్గించండి అని ప్రాధేయ పడుతున్నారు మా ముఖ్యమంత్రి,ఈ మీడియా సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తులసి,దామోదర వృక్షం వద్ద అయ్యప్ప స్వాముల పూజ

**ఏటూర్ నాగారం నవంబర్ 19 ప్రజాజ్యోతి**
మండల కేంద్రం లోని శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి దేవాలయం లో కార్తీక మాసం చివరి రోజును పురస్కరించుకుని దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో తులసి,దామోదర వృక్షం కింద పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దేవాలయం అర్చకులు రాజ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా కార్యక్రమం గురించి సవివరంగా వివరించారు. అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి అర్చకులు స్వాములకు,విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వాముల శరణు ఘోష తో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.ఇట్టి కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ మడుగురి ప్రసాద్,సభ్యులు కిరణ్,తిరుపతి, రంగయ్య, గౌరవ సభ్యులు వేణుగోపాల్ లాహోటి, లక్ష్మణా చారి,వావిలాల ఎల్లయ్య,అయ్యప్ప గురు స్వాములు పాపన్న, లాలయ్య,కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుథా ఘాతంతో వరి పొలం దగ్ధం ప్రభుత్వం ఆదుకోవాలని రైతు

**రాయపర్తి నవంబర్ 19 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ రహీముద్దీన్ వ్యవసాయ పొలంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఫీజు కొట్టివేయడంతో నిప్పులు చెలరేగి కోతకు వచ్చిన దశలో ఉన్న సుమారు అరెకరం పొలం కాలి బూడిదైంది. స్థానిక రైతులు గమనించి మంటలు ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు లు కోరుతున్నారు.

## పిఎసిఎస్ కమిటీ పదవీకాలం పొడిగింపు

**పరకాల, నవంబర్ 19, (ప్రజాజ్యోతి):**
పరకాల పిఏసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ పదవీకాలాన్ని హనుమకొండ జిల్లా సహకార అధికారి పొడిగించారు. మాజీ మేనేజింగ్ కమిటీ సభ్యులు సవాలు చేసిన నేపథ్యంలో హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం కమిటీ ఎన్నికలు జరిగే వరకు లేదా ప్రభుత్వం తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు కొనసాగనుంది. తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీస్ చట్టం 21 ఏ ఏ కింద అనర్హులైన వారికి ఈ పొడిగింపు వర్తించదు. పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీలో గుండెబోయిన నాగయ్య (చైర్మన్), చందుపట్ల రాజేందర్ రెడ్డి( వైస్ చైర్మన్), పంచగిరి శ్రీనివాస్, పిట్ట రమేష్, చెరుపెల్లి సునిత మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు.

## భీమారంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**హసన్‌పర్తి,నవంబర్-19(ప్రజాజ్యోతి) :**



హసన్‌పర్తి మండలం భీమారం 55వ డివిజన్ పరిధిలోని గ్రామ పార్టీ అధ్యక్షులు మార్క రాజు ఆధ్వర్యంలో శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సారంగపాణి గౌడ్, సీనియర్ నాయకులు గజాల గోవర్ధన్, సంఘాల పరమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సంఘాల చిట్టిబాబు, యువ నాయకుడు అల్లం సన్నీ పటేల్, కాంగ్రెస్ నాయకులు వీనస్, కోటేశ్వర్, కిరణ్, ప్రణయ్, తిరుమల్, చింటూ, సాయి, బన్నీ, శివమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణి

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్ 19, ప్రజాజ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో బుధవారం ఎం పీ పీ ఎస్ పాఠశాలలో 40 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల విద్యార్థులకు డ్రెస్సులను షూస్ టై బెల్టులను అందించిన శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఏటూర్ నాగారం నవంబర్ 19 ప్రజాజ్యోతి**




ఏటూరునాగారం మండలం లోని దొడ్ల గ్రామంలో ఉండబడిన సారలమ్మను, మల్యాలలో సమ్మక్క ను కొండాయి గ్రామంలో గోవింద రాజులను, నాగులమ్మ వన దేవతలను బుధవారం దర్శించుకోనీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత మినీ జాతరలో మంత్రి సీతక్క దేవుడి గుడికి వెళ్ళుటకు సి సి రోడ్, గుడి నిర్మాణం, గుడి కాంపౌండ్ వాల్ ,గుడి లోపల ఫ్లోరింగ్, టైల్స్ వేయించడం జరిగింది.అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం వాటర్ సదుపాయం ఏర్పాటు చేశారు.మరుగుదొడ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది.మేడారం జాతర పనులు ఏ ఆటంకం లేకుండా జరగాలని దేవతలను మొక్కుకున్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు డబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్,ఠాగూర్,తిప్పనాపెల్లి రవీందర్, కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ

**- వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - పారదర్శకంగా పంపిణీ పూర్తి చేయాలని ఆదేశం**



**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలకు సారీ, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఆడ బిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు సచివాలయం నుండి సీఎం తో కలిసి వీ.సీలో భాగస్వాములవగా, వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గా ల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరగాలని, మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో చీరల పంపిణీ చేపట్టాలని సూచించారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వివాదాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా, వాటికి మహిళలను యజమానులను చేశామని, స్కూల్ యూనిఫారాలు కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీఓ రామిరెడ్డి , మున్సిపల్ కమిషనర్లు, మెప్మా అధికారులు, డిపిఎం, ఏపీఎం లు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ నీ ప్రారంభించిన మేయర్, కమిషనర్**

**- ఉత్తమ సేవలు అందించిన సెప్టిక్ ట్యాంక్ పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులకు సన్మానం**




**వరంగల్ సిటీ, నవంబర్ 19(ప్రజాజ్యోతి):**

వరంగల్ నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం వరల్డ్ టాయిలెట్ డే ను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులు శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని ఉత్తమ సేవలు అందించిన సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సెప్టిక్ ట్యాంక్ శుభ్రతపై ప్రజలలో అవగాహన కోసం సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ నీ మేయర్, కమిషనర్ లు సంయుక్తంగా ప్రారంభించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ సమగ్రంగా బహిరంగ మల మూత్రాల విసర్జన రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం చట్టంలో సూచించిన విధంగా ప్రతి 3 సం. ఒకసారి తప్పని సరిగా ఇంటిలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ ను శుభ్ర పరచుకోవాలనీ, ఇందుకోసం గతంలో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) వారి సహకారంతో హన్మకొండ లోని ఆదర్శ కాలనీలో ప్రయోగాత్మకంగా చేపట్టి విజయ వంతం అయ్యామని తెలిపారు. ప్రజలు బహిరంగంగా మల మూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగించుకోవాలని అన్నారు. నిర్వాహకులు సేకరించిన మలాన్ని అమ్మవారిపేట లో గల ఎఫ్ఎస్టిపి కి తరలించబడుతుందని మేయర్ అన్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు బైక్ ర్యాలీ కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఖాజీపేట వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను, నరేందర్, భాస్కర్ తో పాటు సూపరిండెంట్ దేవేందర్, ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్

**నల్లబెల్లి/ నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలంలోని నారక్కపేట, రాంపూర్, మేడపల్లి గ్రామాలలో ఏపీఎం సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఐకెపి. పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపులు సకాలంలో జరగాలని అధికారులు, సిబ్బందిని శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తార్ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం, సురేష్, నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, జంగిలి మోహన్, శ్రీపతి సుమన్, వంగర వెంకన్న, దుద్యాల సంపత్‌రావు, వద్లూరి రమేష్, పోగుల కుమారస్వామి, రనిల్, మంద చింటూ, కుంచాల రాజు, బొంపల్లి శ్రీనివాస్, అధికారులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**కొండాయి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల పర్యటన**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు రఘు**

**ఏటూర్ నాగారం నవంబర్ 19 ప్రజాజ్యోతి**



గత వరదల కారణంగా ప్రాణ నష్టం,ఆస్తినష్టం జరిగిన విషయం తెలిసినదే దాన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్యులు సీతక్క కలెక్టర్ ఊరును షిఫ్ట్ చేద్దామ నుకుంటే గవర్న మెంట్ కు సంబంధించిన,దొడ్ల గ్రామంలో ఉండడంతో దొడ్ల గ్రామస్తులు అంగీకరించడం లేదు గానుక కొండాయి గ్రామస్తులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఇక్కడే నిర్మాణం చేపట్టుకుంటామని తెలియజేసినారు.ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకుళ్ళి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పినారు.అదేవిధంగా 50 లక్షల రూపాయలతో జంపన్న వాగు పై రోడ్డును నిర్మాణం త్వరలో చేపడతానని అన్నారు.కొండాయి గ్రామానికి గ్రామస్తులకు కష్టకాలంలో ఉన్నప్పుడు మంత్రి సీతక్క ఎనలేని సేవ చేసినారని తెలియజేసినారు.అలాంటిది మీరు కష్టకాలంలో ఉంటే సీతక్క చూసుకుంటా ఉండదని మీకు తప్పకుండా న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు దబ్బకట్ల సత్యనా రాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్, రాగూర్,తిప్పనాపెల్లి రవీందర్, కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్, మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్

**చెన్నారావుపేట నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**




హైదరాబాదు లోని ఇంద్ర పార్క్ దగ్గర కామ్రేడ్ బి ఎన్ రెడ్డి పేరు సూర్యాపేట జిల్లాకి నామకరణం చేయాలని నాగార్జునసాగర్ రెండవ కాలువ కు పేరు పెట్టాలని ధర్నాలో పాల్గొనడం జరిగింది ఎం సిపిఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొనడం జరిగింది

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**చెన్నారావుపేట నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**
చెన్నారావుపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అక్కలచెడ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు తమ ధ్యాన్యాన్ని తేమ తాలు లేకుండా చూసుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ రైతాంగం తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోడానికి వేరే కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలోనే వడ్లు అమ్మడానికి వీలుగా ఎమ్మెల్యే మాధన్న ఆదేశాలతో వరి కొనుగోలు కేంద్రం ఏడాది క్రితం మంజూరు అయిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.గ్రామ రైతాంగం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్ననాయక్ బ్లాక కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి పంచాయతీ కార్యదర్శి చేరాలు ఏవో సీఈఓ సొసైటీ సిబ్బంది నాయకులు బాధవత్ వీరు నాయక్ బాధవత్ పెద్ద వీరు ముత్యం భద్రయ్య బాధవత్ బాలు నాయక్ బాధవత్ చందర్ శ్రీను ఒంటరి అశోక్ తేజవత్ శివ షేక్ కయాజ్ తేజవత్ రాజు వెంకటేష్ కిషన్ రవి నవీన్ రాకేష్ కిషోర్ మల్లు బాలు బీమా శ్రీను సతీష్ స్వామి రాజు అశోక్ రవి వీరు బాలు నాయక్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లగౌడ్ కొమ్మాలు బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు




**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**
అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరం, వరంగల్ నందు జిల్లా స్థాయి అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద ఐఎఎస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయో వృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వయసులో ఎవరు అసహనానికి గురి కావద్దని కుటుంబంలో మరియు సమాజంలో ఉత్సాహంగా వారి సేవలను అందించాలని కోరడం జరిగింది. అలాగే ఆరోగ్య వంతమైన మరియు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం కోసం ఈ తరం పిల్లలకి వయోవృద్ధుల అనుభవాలని అందించాలని, జిల్లాలో పైలట్ గా చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరిస్తూ ఆసక్తి కలిగిన వయో వృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి జీవిత పాఠాలను పిల్లలకి అందివ్వాలని కోరారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు ఎక్కువగా ఉండడంతో వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అట్టి రోజును వయోవృద్ధులు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి మాట్లాడుతూ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహించామని, ఆ కార్య క్రమాలలో వయోవృద్ధులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు అందించే సేవలను వివరించడం జరిగింది. అలాగే వయోవృద్ధులు ఆరోగ్య కరమైన జీవనాన్ని కొనసాగించాలని ఉత్సాహంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్వకేట్ సురేష్, తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం గురించి వివరించి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఎవరైనా వయోవృద్ధులు డబ్బులు లేక ఇబ్బందులకు గురైతే వారి తరఫున ఉచితంగా కేసు వాదిస్తామని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు వారి ఆస్తులను పిల్లలకు గిఫ్ట్ డీడ్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని సూచించడం జరిగింది. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 కి సంప్రదించాలని కోరడం జరిగింది. బ్రహ్మకుమారీస్ నుండి సరితా సిస్టర్ మాట్లాడుతూ, నేటి సమాజం ముందుకు వెళ్లాలంటే టెక్నాలజీ మాత్రమే కాకుండా వయో వృద్ధుల సహకారం మరియు వారి జ్ఞానం చాలా అవసరం అని తెలిపారు. జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యుడు మల్లారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలపడం జరిగింది.

# ప్రభుత్వ,సింగరేణి కార్పెంటరీ పనులను స్థానిక కార్పెంటర్లకే ఇవ్వాలి

**విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ , సింగరేణి సంస్థ కార్పెంటరి మెయింటినెన్స్ పనులను స్థానిక కార్పెంటర్ లకే అప్పగించాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారి డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు చేతివృ త్తి లేక ఉపాధి కరువై బతుకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతిలో పని లేక విశ్వకర్మలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, నియోజకవర్గంలోని సింగరేణి సంస్థ లో జరుగుతున్న కార్పెంటరీ మరమ్మత్తు పనులు స్థానిక కార్పెంటర్లకు అప్పగించి ఆదుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ధన్వంతరి జయంతోత్సవాలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, నవంబర్ 19(ప్రజాజ్యోతి):**
విశ్వ ఆయుర్వేద పరిషత్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి మరియు 8వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నగరంలోని శంభునిపేటలో గల మాధవ హాస్పిటల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. మాధవ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజగోపాల్, ఆయుర్వేద పరిషత్ జిల్లా అధ్యక్షుడు డా. జి రాము, ప్రధాన కార్యదర్శి డా. పి మహేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ధన్వంతరి జయంతి కార్యక్రమంలో ముందుగా ఆయుర్వేద గురువు ధన్వంతరి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ సంప్రదాయ వైద్య విధానమైన ఆయుర్వేదం భారతీయ సంస్కృతి యొక్క మూలస్తంభం అని,ఆధునిక యుగంలో ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోందని, ఈ జ్ఞానం ప్రజల ఆరోగ్యానికి చేరువయ్యేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాధవ హాస్పిటల్ డాక్టర్ రాజగోపాల్ దంపతులను శాలువాతో సత్కరించి తదినంతరం డాక్టర్లు, వైద్య నిపుణులు, నిర్వాహకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ధన్వంతరి ప్రార్థనతో అందరికీ ఆరోగ్యం, ఆయురారోగ్యం కలగాలని కోరారు. కార్యక్రమంలో రంగసాయిపేట కాలనీల అధ్యక్షులు కర్నే రవీందర్, వైద్యులు డా. సాంబమూర్తి, డా.అనసూయ ప్రిన్సిపల్, డాక్టర్ సుధా రిటైర్డ్ ఏడి, డాక్టర్ సామిరెడ్డి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ విజయ్ గణేష్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, స్థానిక నాయకులు చల్లమల్ల సత్యనారాయణ, శేర్ల అనిల్ కుమార్, వలుపదాస్ కృష్ణ, వాసుదేవ్, సదానందం, సంపత్, పొడిశెట్టి ప్రసాద్, హరి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రక్త హీనత రహిత సమాజ నిర్మాణమే బివిపి లక్ష్యం




**దామెర, నవంబర్19(ప్రజాజ్యోతి):**
రక్తహీనత రహిత సమాజ నిర్మాణమే భారత్ వికాస్ పరిషత్ (బివిపి) లక్ష్మని కేర్ ఫార్మసి కళాశాల డైరెక్టర్, బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డి. సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం దామెర మండలం ఒగ్లాపూర్ లోని కేర్ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసి వారోత్సవాల్లో భాగంగా బివిపి ఓరుగల్లు శాఖ అధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ రక్తహీనత అనే సమస్య ముఖ్యంగా మహిళల్లోనే అధికంగా ఉంటుందనీ, పౌష్టికాహారం, వ్యాయామం తదితర మంచి అలవాట్లను పెంపొందించు కోవటం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చన్నారు. అనంతరం బివిపి కార్యదర్శి కె. సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఆరోగ్యం విషయంలో ఇతరులకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో భాగంగా 224 మంది విద్యార్థులకు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహి%శ%చగా 65 మంది విద్యార్థులు రక్త హీనతతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి ఐరన్, కాల్షియం, విటమిన్ టాబ్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బివిపి బాధ్యులు ఎం. సంతోష్ రెడ్డి, స్నిగ్ధ, అమీన తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చెన్నారావుపేట నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**
అమీనాబాద్ పరిధిలోగల వారి ధాన్య కొనుగోలు కేంద్రాలు అమీనాబాద్, ఎల్లాయిగూడెం, పాపయ్య పేట, బోజేర్వు , తిమ్మరాయుని పహాడ్ కేంద్రాలు ప్రారంభోత్సవం సంఘ అధ్యక్షులు మురహర రవి మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి ప్రారంభించారు సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను మరియు బోనస్ ను వినియోగించుకోవాలని రైతులు తేమ శాతం లేకుండా మరియు %ఖీూాు% ప్రకారం వడ్లను తెచ్చుకొని అమ్ముకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు పెండ్లి మల్లయ్య, డైరెక్టర్స్ మల్లాడి వీరారెడ్డి, మొగిలి వెంకటరెడ్డి, దొంతర బోయిన కొమ్మాలు, బండి స్వరూప మల్లయ్య, మాదారపు నరసయ్య, భూక్య హుస్సేన్, అనుముల శాంతమ్మ, అనుముల యకాంతం, గడ్డల స్వరూప మల్లయ్య, వ్యవసాయ అధికారులు, కిరణ్ మై, కరిష్మా మాజీ ఎంపిటిసి కడారి సాయిలు సునీత, పత్తి నాయక్ తండ మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి, రైతులు ముస్కు ఐలయ్య, ఎర్ర రాజకుమార్ జినుకల కనకమల్లు కందికొండ విజయ్, కొమురయ్య, మజ్జిగ రాంబాబు మేడి సతీష్ కంచు ప్రభాకర్ దేవ్ సింగ్ రెడ్డబోయిన ఎల్లయ్య కుసుమ సతీష్ బండి ఆగయ్య జయరాజు సతీష్ రాజారావు అనిల్ జోజి సంఘ కార్యదర్శి పులి రమేష్ ఎల్లయ్య అశోక్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన

# టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవంబర్ 19 ప్రజాజ్యోతి**
మండలంలోని తొర్రూర్ టజెఊ లక్ష్మీ నారాయణ పురం గ్రామాలలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్రూర్ ఇంతలా రాజయ్య, పసులాది దేవయ్య లక్ష్మీనారాయణ పురం మజ్జిగ రమేష్, సోమనారాయణ, బండిపల్లి ఉప్పలయ్య కుటుంబలను బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని వేరువేరుగా సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరార్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబాలకు ఆర్థికపరమైన సమస్యలను నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జలగం కుమార్, గాదపాక భాస్కర్, భూమా రంగయ్య, చిలువేరి కృష్ణమూర్తి,



సంపత్, సుధాకర్, మొలుగూరి యాకయ్య, ఎండి మదర్, యా కాంత రావు, పసులాది ఐలయ్య,యాకయ్య మనమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**119 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల 12 వేల 500 రూపాయల సహాయం**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతులమీదుగా పంపిణీ**



**రాయపర్తి నవంబర్ 19 ప్రజాజ్యోతి**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 119 మంది నిరుపేద లబ్ధిదారులకు రూ. 38 లక్షల 12 వేల 500 రూపాయల సహాయాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం భరోసా పొందేలా, అవసర సమయంలో ప్రభుత్వం నిలబడేలా చర్యలు తీసుకుంటోంది. ఈ సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకునే ప్రభుత్వం ఇది. సీఎం సహాయనిధి ద్వారా చికిత్స ఖర్చులు, ప్రమాదాలు, లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రజల జీవితాల్లో కొంత ఉపశమనం కలిగించగలగడం మాకు సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు.వారి సూచనల మేరకు, లబ్ధిదారుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి, అర్హులైన వారికి పారదర్శకంగా చెక్కులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు సీఎం సహాయనిధి పట్ల సంతోషం వ్యక్తం చేసి, ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్,మండల అధ్యక్షులు, రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్ పాలకుర్తి దేవస్థానం చైర్మను కృష్ణమాచారి అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలను మండల స్థాయిలో విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు.

## మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**చెన్నారావుపేట నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**



మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు మండల కేంద్రంలో లోని కస్తూరిబా పాఠశాలలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నారీ మహిళ ఆరోగ్య సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ తేజస్విని వరంగల్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ మమత శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పద్మాబాయి కార్యదర్శి కర్ర మాలతి రెడ్డి జిల్లా కార్యదర్శి నూనె పద్మ నెక్కొండ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష నర్సంపేట పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన దేశిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమావేశం

**పలిమేల నవంబర్ 19 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సంపత్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం రోజున సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వరి కోత మిషన్ యజమానులకు, రైతులకు ధాన్యం కోత కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయాధికారి సమావేశ నిర్వహణలో భాగంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలైన కొనుగోలు కేంద్రంలో నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం, త్రాగునీరు, థార్ఫాలిన్ పట్టాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వరి కోత సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండేలా చూసుకోవాలని తద్వారా తాలు లేకుండా నన్యమైన దానియే వస్తుందని వరి కోత యజమానులకు, రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తే నాణ్యమైన ధాన్యం వస్తుందనీ ధాన్యానికి రేటు కూడా కలసి వస్తుందని తెలుపుతూ ధాన్యం లో ప్రేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి పవన్, మండల ప్రత్యేక అధికారి క్రాంతి, ఎస్ఐ రమేష్, ఏఈఓ శరత్, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, గ్రామస్థాయి అధికారులు, పలువురు పాల్గొన్నారు.

## కమ్మరిగూడెంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించాలి

**జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర**

**వెంకటాపురం,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**



వెంకటాపురం మండలం కమ్మరిగూడెం గ్రామంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించాలని జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్మరిగూడెం గ్రామంలో జి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని మాట్లాడుతూ..బెస్త గూడెం గ్రామపంచాయతీ కమ్మరిగూడెం గ్రామంలో అంగనవాడి నూతన భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.అంగనవాడి భవనం లేక అద్దె రూములో చిన్న పిల్లలు,బాలింతలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ప్రభుత్వ వెంటనే స్పందించి నూతన అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఈ సందర్భంగా కోరారు.అలాగే బెస్త గూడెం అంగన్వాడి కేంద్రాన్ని మరమ్మతులు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో నాగరాజు అనీల్ వంశి తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**విద్యా రంగంలో దేశానికే రోల్ మాడల్ గా తెలంగాణ**

**రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం.**

**200కోట్లతో ఒకే కాంప్లెక్స్ లో 4గురుకులాల ఏర్పాటు....**

**అత్యున్నత ప్రమాణాలతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా యాంగ్ ఇండియా పాఠశాలలు.**

**వరంగల్ ఎంపి కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 19**

జఫర్ గడ్ మండలం కొనాయిచలం వద్ద యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కాబోతుంది.రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై లక్షా 20వేల రూపాయలు ఖర్చు చేస్తుంది.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి..విద్యార్థులు మనసు పెట్టి చదివి పోటీ ప్రపంచంలో నిలబడాలి..మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను స్వంత బిడ్డలుగా చూసుకోవాలి.జఫర్ గడ్ మండలం లోని కస్తూరిభా గాంధీ మరియు ఆదర్శ పాఠశాలకు అలాగే స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ లోని కస్తూరిభా గాంధీ మరియు ఆదర్శ పాఠశాలలకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూసమాజంలో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, మహిళల పురోగతినే దేశ పురోగతిగా భావించాలి అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. 2011లో కేజీబీవీ స్థాపించినప్పటి నుంచి ఈ పాఠశాలకు రోడ్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని, ఇది గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ బలోపేతం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి గురుకుల పాఠశాలలను ఇంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన నిర్ణయం వల్ల అనేక మంది విద్యార్థినీలు నాణ్యమైన విద్యను పొందుతున్నారని తెలిపారు. విద్యార్థినిలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని సూచించారు. చదువులో ఇతరులతో పోల్చుకోకుండా స్వీయ పోటీ భావనతో ముందుకు సాగాలని విద్యార్థినులను కోరారు. పేదరికం నుండి బయటపడేందుకు చదువే ప్రధాన మార్గమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్లే బ్యాక్ సొసైటీని ఆదర్శంగా తీసుకుని ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తన ఎంపీ నిధులతో అవసరమైన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. మేము సదుపాయాలు కల్పించడం మా బాధ్యత మీరు చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించడం మీ బాధ్యత" అని విద్యార్థులను ఎంపీ ప్రేరేపించారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అమ్మాయిలు చదువుకుంటేనే దేశ అభివృద్ధి వేగవంతమవుతుంది. విద్యతో పాటు కళలను అభివృద్ధి చేసుకోవాలి. విద్యార్థినిలు శారీరకంగా–మానసికంగా దృఢంగా ఉండాలని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని ఎంపీ డాక్టర్ కావ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ చదువుకు మాత్రమే జీవితాలను మార్చే శక్తి ఉందని, చదువుతోనే ఆర్థిక స్వేచ్ఛ, సమాజంలో గౌరవం లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా విద్యా, ఉద్యోగం, ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం తోనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు. బాలికలు సెల్ ఫోన్, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కేవలం మహిళలు విద్యావంతులు అయితేనే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబాన్ని, పిల్లలను సరైన మార్గంలో నడపగలదని పేర్కొన్నారు. అత్యధిక గురుకుల పాఠశాలలతో విద్యా రంగంలో తెలంగాణ దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1600గురుకుల పాఠశాలలో సుమారు 8లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అందులో దాదాపు 5లక్షల మంది బాలికలే ఉన్నారని తెలిపారు. రెండు పర్యాయాలు విద్యా శాఖ మంత్రి గా పని చేశానని అప్పుడు గురుకులాల ఏర్పాటులో బాలికలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మాడల్ స్కూల్ లో హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేశానని అన్నారు. రాష్ట్రంలో యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 200కోట్ల నిర్మించనున్న ఒక్కో పాఠశాలలో ఒకే కాంప్లెక్స్ లో 4 గురుకులాలు ఉండనున్నాయని తెలిపారు.మన నియోజకవర్గంలో జఫర్ గడ్ మండలం కొనా యిచలం వద్ద యంగ్ ఇండియా స్కూల్ నిర్మించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడుతూ జేఈఈ, నీట్ వంటి పరీక్షలలో ఉత్తమ ర్యాంక్ లు సాధించి దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు కారకులైన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ప్రతీ విద్యార్థిని ఉపాధ్యాయులు తమ స్వంత బిడ్డలుగా చూసుకోవాలని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిపై ప్రత్యేక శ్రద్ద చూపాలని సూచించారు. పేదింటి బిడ్డలే అయినా తెలివిలో ఎవరికీ తీసిపోరని వారి నాపుణ్యాన్ని గుర్తించి సరైన శిక్షణ ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని 7కస్తూరిభా గాంధీ పాఠశాలలో వసతుల కల్పనకు 6కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. జఫర్ గడ్ కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలలో ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, ఇప్పుడు ఈజీఎస్ నిధులు 21లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే టాయిలెట్స్, బాత్రూం, ఇతర మౌలిక వసతుల కల్పనకు 41లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటుకు, సంప్ నిర్మాణానికి, తరగతి గదుల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. స్టేషన్ ఘనపూర్ కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలలకు 28లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి లో భాగంగా కోటి రూపాయలతో జఫర్ గడ్ ప్రధాన రహదారి నుండి కస్తూరిభా గాంధీ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మంజూరు అయిన 45లక్షలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. వాటితో పాటు టాయిలెట్స్, బాత్రూం, సంప్, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి మరో కోటి రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మొత్తం సుమారు 3కోట్లతో కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తన్నాని తెలిపారు. పోలీస్ అధికారులు ఈ ప్రాంతాన్ని సెక్యూరిటీ జోన్ గా పరిగణించి రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, విద్యా శాఖ అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాటా ఏఐఏలైఫ్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం ప్రారంభం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 19**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు మెరుగైన బీమా సేవలను అందించాలనే లక్ష్యంతో, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆద్వర్యంలో నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఏజెన్సీ తెలంగాణ రీజియన్ మెరనేజర్ శ్రీ వేముల వినోద్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఆర్థిక భద్రత, రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. “మా అత్యాధునిక బీమా పథకాలు, అత్యుత్తమ సేవల ద్వారా జిల్లాలోని ప్రతి ఒక్క కుటుంబానికి భరోసా కల్పించడమే మా లక్ష్యంగా చేసుకోని జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం ఏర్పాటు చెరయడం జరిగిందన్నారు. ఈ కార్యాలయం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా,ఈ కార్యాలయం ద్వారా భూపాలపల్లి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సులభంగా బీమా పాలసీలు పొందేవిదంగా, పెట్టుబడి ప్రణాళికలు, క్లెయిమ్ సేవలు వంటి అన్ని రకాల సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన వరంగల్ బ్రాంచి మేనేజర్ జి శ్రీనివాస్ కందకట్ల రాజు,, బిల్లా రాజి రెడ్డి, పినుమండ్ల రమేష్,క్యాతం సతీష్ కుమార్, క్యాతరాజు సాంభమూర్తి,మామిడాల హర్షవర్ధన్ రెడ్డి, కోలం శ్యామ్ సుందర్ రెడ్డి, సంపత్,పూర్ణ చందర్,రాజేష్,మామిడి శ్రీకాంత్, తో పాటు, ప్రముఖ ఏజెంట్లు, పాలసీదారులు, స్థానిక వ్యాపార ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు 409 లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి డ్రా నిర్వహించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కేటాయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లు అందించాలనే దృడ సంకల్పంతో అర్హులైన లబ్ధిదారుకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను ఎంపిక చేయడం జరిగిందనలని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒత్తిడులకు లొంగకుండా ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఈ నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు మొదలెట్టి మధ్యలో వదిలేసిన 1800 ఇళ్లకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ప్రత్యేక అనుమతి తో సుమారు 170 కోట్ల రూపాయలు నిధులుతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయి లో నిర్మించి అందచేస్తామని తెలిపారు. ఇంకా నిధులు అవసరమైతే డియంఎఫ్టి నిధుల ద్వారా పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి నాలుగు దశలలో విచారణ చేపట్టిన తరువాతనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. నేడు 408 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 390 మందికి కేటాయించామని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించామని, ముగ్గురు మరణించారని తెలిపారు. ఇండ్లు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సరఫరా, ఇతరత్రా పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**పాలకుర్తి నవంబర్ 19 ప్రజాజ్యోతి**

అర్హులైన పేద కుటుం బాల వివాహ ఖర్చుల ఆర్థిక సహాయనికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకంలో భాగంగా బుధవారం మండలం కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చెక్కుల పంపిణీ నిర్వహించ డం జరిగింది. పాలకుర్తి మండలంలోని గ్రామాలకు 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 19,00,304/- విలువైన చెక్కులను అందజేశారు. కొడకండ్ల మండలంలోని గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు 9,00,144/- రూ లబ్ధిదారులకు పంపిణీ చేసినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలు ఆడపిల్లల వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని వివాహ ఖర్చులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు బలంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి పథకం ప్రయోజనాలు చేరేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్, మార్కెట్ కమిటీ చేర్మెన్ మంజుల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షులు కుమారస్వామి, జలగం కుమార్, యాకాంత రావు, మదర్, హరీష్,గదపాక భాస్కర్,పన్నీరు వెంకన్న, పశు లాది ఐలయ్య,భాస్కర్ ఐలేష్, పర్శరాములు తాజమాజి ప్రజాప్రతినిధులు, పాలకుర్తి, కొడకండ్ల, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి

**యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి పి. రమేష్ కుమార్,**

**భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన సదస్సు**



గణపురం ప్రజాజ్యోతి నవంబర్19 డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి పి. రమేష్ కుమార్, అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు డిఎస్పి పి. రమేష్ కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కే. శ్రీకాంత్ హాజరై, విద్యార్థులకు సిబ్బందికి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నేర నియంత్రణ, న్యాయ ప్రక్రియపై అవగాహన కల్పించారు. డ్రగ్స్-రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. రాజేష్, డాక్టర్ బి. శ్రీధర్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.వేణుగోపాల్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలానికి చెందిన లారీ డ్రైవర్లతో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపకూడదని ,అతి వేగంగా వాహనలు నడుపకూడ దని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు.

# వాడ బలిజలకు కుల సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలి

**వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ డిమాండ్**



**వెంకటాపురం,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర వాడబలిజ కులస్తులకు క్యాస్ట్ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లాలో స్థానిక తహసిల్దార్ రఫతుల్ల హుస్సేన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు మాట్లాడుతూ..స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా మంచిర్యాల జిల్లాలో ఉన్న వాడబలిజలకు ఓడ బలిజ అనే క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఓడ బెస్తా సర్టిఫికెట్ ఇవ్వడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అంతట అన్ని జిల్లాల్లో ప్రతి మండలంలో వాడబలిజ కుల సర్టిఫికెట్ ఇస్తున్నప్పుడు మంచిర్యాల జిల్లాలో మాత్రం ఎందుకు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్నటువంటి కొమరం భీం జిల్లాలోని కావటాల మండలంలో వాడబలిజగా సర్టిఫికెట్లు ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు ఇవ్వరని నిలదీశారు. పక్కనే ఉన్నటువంటి జిల్లాల్లోని మండలాల వారిగా వెరిఫికేషన్ చేసుకొని జీవో నెంబర్ 33 బై 14 ప్రకారం అధికారులు పరిశీలించి ఇకముందు అయినా వాడ బలిజ సర్టిఫికెట్లు ఇవ్వాలని తెలియజేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో,కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గాని,తెలంగాణ వచ్చిన తర్వాత కానీ ప్రతి బీసీ కులాల జీవో కాఫీ సీరియల్ నెంబర్ నాలుగవ పేరుగా వాడబలిజ ఉందని అన్నారు. ఇంతవరకు కుల సర్టిఫికేట్ ఇవ్వలేదంటే ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి వాడ బలిజలకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడంకి చందు వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి,గార శంకర్ రాష్ట్ర నాయకులు,బోడెంకి మహేష్ జిల్లా అధ్యక్షులు,గగ్గూరి రాజన్న కోశాధికారి,వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున, ములుగు జిల్లా అధికార ప్రతినిధి బద్ది ఆదినారాయణ,వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ,గగ్గూరి సత్తన్న పట్టణ అధ్యక్షులు మంచిర్యాల,నాయకులు పానెం సుధాకర్, నాగుల రమేష్,గంప నాగేష్,సూరం రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# యామాన్ పల్లి పాఠశాలలో పిఎంశ్రీ నిధులు గోల్ మాల్





**మహాముత్తారం నవంబర్ 19. ప్రజాజ్యోతి**

మండలంలోని యామనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పీఎంశ్రీ నిధులు గోల్ మాల్ జరిగినట్టుగా సమాచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిఎంశ్రీ క్రింద మొత్తం 8 స్కూల్లు సెలెక్ట్ కాగా అందులో మండలానికి చెందిన యామనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సెలెక్ట్ కావడం జరిగింది. పాఠశాలకు పీఎంశ్రీ నిధులు దాదాపుగా 10 లక్షలు మంజూరు అయినట్లు సమాచారం. ఇందులో కొంతవరకు పనిచేసి మిగతా నిధులను గోల్ మాల్ చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారూముల ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిధులు మంజూరు చేయగా అవి పక్కదారి పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. యామనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 2025 ఫిబ్రవరి నెలలో పీఎంశ్రీ నిధులు ఉపయోగించి విద్యార్థులు ఆడుకోవడానికి పరికరాలు తీసుకొచ్చారు. అవి తీసుకొచ్చి ఇప్పటికి 9 నెలలు అవుతున్నది. విద్యార్థులకు అవి ఏమాత్రం ఉపయోగపడకుండా నిరుపయోగంగా తరగతి గదిలో పడవేశారు. నిరుపయోగంగా ఉండే ఆట వస్తువులను ఎందుకు తీసుకొచ్చినట్లు అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పీఎంశ్రీ నిధులతో పాఠశాల అభివృద్ధి చెందుతుంది పాఠశాలను మెరిపిస్తారని గ్రామస్తులంతా అనుకున్నారు. కానీ యామనపల్లి పాఠశాల అప్పుడు ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉందని ఏమాత్రం అభివృద్ధి చెందలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల ఆవరణలో మూడు ఇంకుడు గుంతలు(రింగులు) ఉన్నాయి కానీ వాటిపై మూతలు పెట్టలేదు. విద్యార్థులు పొరపా టున అందులో పడితే ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. పాఠశాల ప్రహరీ గోడను మరమ్మత్తులు చేయకుండా తాత్కాలి కంగా సున్నం వేస్తే అది వర్షానికి కొట్టుకపోవడం జరిగింది. పీఎంశ్రీ నిధుల కింద పాఠశాలకు ఏకో పార్కు కోసం కొంత స్థలం కేటాయించారు కానీ అందులో ఎండిన దుబ్బ తప్ప పూల మొక్కలు ఏమాత్రం లేవు. పైగా దీనికోసం 10 వేల రూపాయల పీఎంశ్రీ నిధులు కూడా కేటాయించినట్లు సమాచారం. పీఎం శ్రీ కింద సెలెక్ట్ అయిన పాఠశాలను మండల విద్యాశాఖ మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాల అభివృద్ధి గూర్చి పర్యవేక్షణ చేశారో లేదో తెలియదు కానీ 8 లక్షల నిధులు మాత్రం 'మమ' అనిపించారు. యామనపల్లి పాఠశాల అభివృద్ధి కోసం పి.ఎం శ్రీ నిధులు వస్తే ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. పీఎం శ్రీ నిధులపై జిల్లా విద్యాశాఖ పూర్తి విచారణ జరపాలని పాఠశాలకు విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్ ను అభినందించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి

**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**

దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డుతో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు స్వీకరించిన తరుణంలో బుధవారం హైదరాబాద్ లో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భం గా మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతంగా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు. జల వనరుల పరిరక్షణకు మరింత కృషి చేస్తూ ఆదర్శంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉంది

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**
సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ 150 ఐక్యత పాదయాత్రను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. పటేల్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భారత దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భారత దేశ స్వేచ్ఛ కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ తపించేవారని అన్నారు. దేశంలో ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలు ఉన్నా అందరం ఒకటేనని చాటి చెప్పారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ విశేష కృషి చేశారన్నారు. అనంతరం జెండా ఊపి డా బిఆర్ అంబేద్కర్ స్టేడియం నుండి విగ్రహం వరకు నిర్వహించనున్న పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిన్టెండెంట్ బానోతు దేవిలాల్, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు, సంక్షేమ అధికారి శ్రీమతి మల్లేశ్వరి, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన సభ్యులు కన్నం యుగదీశ్వర్, తాటికొండ రవి కిరణ్ , గాలిఫ్, వాలంటీర్లు, మహిళా సంఘ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రమదేవి ఓల్డ్ హోమ్ సేవ సొసైటీలో
# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

### వయోవృద్ధుల కోసం పటిష్టమైన సంక్షేమ చట్టం ఉంది : పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :**
జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం రుద్రమదేవి ఓల్డ్ హోమ్ సేవ సొసైటీ, షామీర్ పేట జనగామ నందు బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడుతూ వయోవృద్ధులకు సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. వయోవృద్ధుల కొరకు పటిష్ఠమైన సంక్షేమ చట్టం ఉందని తల్లిదండ్రులను సరిగా చూసుకోని వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవచ్చ న్నారు. వయోవృద్ధులు సంక్షేమ చట్టం ట్రిబనల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని, అప్పీలేట్ ట్రిబ్యునల్ మా ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలియజే శారు. అనాధ వృద్ధుల కోసం 75 శాతం ప్రభుత్వ ఖర్చుతో జిల్లా సంక్షేమ కార్యాలయం ఆధ్వర్యంలో రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ సేవ సొసైటీ నిర్వహిస్తుందని, అతి త్వరలో జనగామలో వయోవృద్ధుల కొరకు డే కేర్ సెంటర్ ను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల భాగంగా నిర్వహిం చిన ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతిలు ప్రదానం చేసారు. వృద్ధ ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు, జిల్లా కమిటీ సభ్యులకు సన్మానించారు. సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు సమాజంలో వారి సమానత్వానికి కట్టుబడి ఉంటానని వయవృద్ధులతో స్నేహపూర్వ కంగా మెలుగుతూ ఉంటానని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండరాములు, డిఆర్డిఏ, జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు కన్నా పరశు రాములు, హేమలత, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సభ్యులు వెంకట మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, బిక్షపతి, సీడీపీఓ, సత్యవతి, సరస్వతి, సూపర్వైజర్ స్వాతి, పూర్ణిమ, వాసంత, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు రాజేశ్వరి, కోమలి, యాసిన్, సిబ్బంది, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది శారద, రేణుక, సంపత్ కుమార్, సధానందం, వయోవృద్ధులు పాల్గొనడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ శబరిష్

**కన్నాయిగూడెం నవంబర్ 19 (ప్రజా జ్యోతి)**
ములుగు జిల్లాలో మీడియా మిత్రులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి తలపెట్టినారు. అందుకోసం మండలాల వారీగా ఒక టీము ను తయారుచేసి పది మండలాలకు పది టీములతో కూడిన టోర్నమెంట్ ను ములుగు జిల్లా కేంద్రంలో తంగేడు మైదానంలో నిర్వహించనున్నారు. మండలానికి సంబంధించిన మీడియా ప్రతినిధులు ఎంతమంది ఉన్నారో వారు తమ తమ టీమ్ లను మాకు తెలియచేయగలరు. అట్టి టీముల మధ్య పోటీ నిర్వహించి గెలిచిన జట్టును మన మండల టీముగా పరిగణించడం జరుగుతుంది. కావున మీడియా మిత్రులు సహకరించి వారి వారి టీంలతో మమ్మల్ని సంప్రదించగలరు.

# మృతదేహానికి నాయకుల నివాళులు

**ఖానాపూర్/నవంబర్ 19(ప్రజాజ్యోతి)**



ఖానాపూర్ మండలం మంగళవారి పేటలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన మూడు బాలు భౌతిక కాయానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, భారాస మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్, కాంగ్రెస్ మండల కార్యదర్శి పులిగిల్ల నాగరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారాస, కాంగ్రెస్, నాయకులు మక్క పెద్ద వెంకన్న, నర్సయ్య, మనోజ్, కుమార్,రామ్మూర్తి,మురళి,రాజు,బాబున్నారు.

# మండలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధు**

**మండల నాయకులతో పలు అంశాలపై చర్చ**

**పలిమెల నవంబర్ 19 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలమేల మండలాన్ని బుధవారం రోజున మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించారు. మండలంలోని బూరుగూడెం గ్రామానికి చెందిన మట్టి శ్రావణ్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మృతుడి దశదిన కర్మ కార్యక్రమంలో భాగంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎల్లవేళలా అండగా ఉంటామని, అధైర్య పడద్దని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించారు. గ్రామంలోని పలు కుటుంబాలను పరామర్శించి, పలువురి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలం నాయకులతో, గ్రామస్థాయి నాయకులతో భవిష్యత్ కార్యాచరణతో పాటు పలు అంశాలపై చర్చించారని సమాచారం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, పలిమెల మరియు మహాదేవపూర్ మండల నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, శ్రీపతి బాబు, గీత బాయ్, మాడే శ్రీనివాస్, ఆలం సత్యనారాయణ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ తొలి మహిళా ప్రధాని ఇందిరమ్మ

**పాలకుర్తి నవంబర్ 19/ ప్రజా జ్యోతి**



భారత దేశానికే ఆదర్శ తొలి మహిళా ప్రధాన మంత్రి ఇందిర గాంధీ జయంతి ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రం లోని క్యాంపు కార్యక్రమం లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి, మహిళా సాధికారత, గ్రామీణ పురోగతికి చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. దేశ నిర్మాణంలో వారు చూపిన ధైర్యం, దూరదృష్టి నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ మోడల్ స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్19**



మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలను బుధవారం క్యాంపెయినింగ్ 5.ప్రాజెక్ట్ లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలతో రాష్ట్రస్తాయి పరిశీలకులు ఎండి అబ్దుల్ హై సీఎమ్ఓ భూపాలపల్లి రమేష్ , గణపురం ఎంఈఓ ఎండి ఆఫ్రోజ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో త్రాగు నీరు,నీటి ట్యాంకులు, పారిశుధ్యం, మూత్రశాలలు, తరగతి గదులు,ల్యాబులు,రికార్డుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, సామాగ్రి, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతికి నిర్వహణపై సలహాలు సూచనలు అందజేశారు.